అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 05 ఆగష్టు 2025 పేజీలు : 04

ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు వచ్చే దెన్నడు..?

- కొత్తగా దరఖాస్తు చేసుకున్నా లైసెన్స్ మంజూరులో అంతులేని జాప్యం - ఆంధ్ర ఎంపిలు ఢిల్లీలోనే ఉన్నా..ఫాలో అప్ ఏదీ..!

- ఆగస్టు 16 తేదీలోగా కేంద్రం నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం - ఢిల్లీకి వెళ్తామన్న ఎమ్మెల్యేలు స్పందించడం లేదేంటి..!

అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో

ఎన్నో దశాబ్దాలుగా ప్రతి ఏటా కోట్లాది రూపాయల ఖర్చుతో సేవా, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్

డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి)భవితల్యం ఆగస్టు 16వ తేదిలోగా తేలే అవకాశం కనిపిస్తోంది. ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందా లేదా అన్నది ఆగస్టు 16వ తేదీలోగా తేల్చే అవకాశం ఉందని తెలియవచ్చింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున టిడిపి ఎంపిలల బృందం ఎఫ్‌సిఆర్‌ఏ ఉన్నతాధికారులను కలిసి అనుమతులు ఇప్పించే విషయంలో స్పందించకపోతే అనంతపురం జిల్లాకు పెద్ద నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున మన ఎంపిలు అందరూ ఆగస్టు 15వ తేది వరకు ఢిల్లీలోనే ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే టిడిపి కూటమి ప్రభుత్వం తరుపున ఎంపి శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలో ఎంపిలు ఎఫ్‌సిఆర్‌ఏ అధికారులను, కేంద్ర మంత్రులను కలిసి ఉన్నారు. సిఎం చంద్రబాబునాయుడు కూడా ఆర్డిటి విషయంలో స్పందించి కేంద్రానికి లేఖ కూడా రాశారు. వైసిపి తరుపున మాజీ ఎంపి తలారి రంగయ్య, కళ్యాణదుర్గం ప్రాంతంలో ఆర్డిటి కోసం పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో పాలువురు వైసిపి మాజీ ఎంపిలు, కార్యకర్తలు పాల్గొన్నారు. పలు ప్రజా సంఘాలతోపాటు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని రాజకీయ పార్టీలు మద్దతుగా నిలిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో అధికార తెలుగుదేశం పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతుల విషయంలో సంపూర్ణమద్దతు ప్రకటించి, వారు కూడా గట్టి ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కూడా గట్టిగా స్పందించి ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు ఇప్పిస్తామని ఇందుకోసం కూటమిప్రభుత్వం గట్టిగా ప్రయత్నిస్తుందని బహిరంగంగా ప్రకటించారు. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు ఇప్పించే విషయంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఇతర ఎంపిలు, ఎమ్మెల్యేలను కలుపుకుని అవసరమైతే ఢిల్లీకి కూడా వెళ్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను పునరుద్దరించలేమని కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ఎఫ్‌సిఆర్‌ఏ ఉన్నతాధికారులు చెప్పడంతో మళ్లీ ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫ్రెర్ నేతృత్వంలో ఆర్డిటి అధికారులు గత మే 16వ తేదిన కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. గత ఏప్రిల్ 21వ తేదిన ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను నిలుపుదల చేసిన విషయం తెలిసిందే. మే 16వ తేదిన కొత్తగా ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు పునరుద్దరించాలని ఆర్డిటి దరఖాస్తు చేసుకోవడం, ఆ మేరకు సంబంధిత కేంద్ర ఉన్నతాధికారులు పలు నివేదికలు ఆర్డిటి సంస్థకు అడుగుతూ వచ్చాయి. ఆ మేరకు నివేదికలన్నీ సంబంధిత అధికారులకు పంపడం పూర్తి అయినప్పటికీ లైసెన్స్‌లు ఇవ్వడంలో జాప్యం జరగడం పట్ల ఆర్డిటి సంస్థతో పాటు ఆర్డిటి అభిమానులు, జిల్లా ప్రజలు ఆందోళనలో ఉన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్నా లైసెన్స్‌లు ఇవ్వడానికి జాప్యం ఎందుకు చేస్తున్నారని అంతుపట్టడం లేదు. భారతదేశంలో పలు స్వచ్ఛంద సంస్థలకుఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను కేంద్రం నిలుపుదల చేసింది. ఆ నేపథ్యంలోనే గతంలో ఆర్డిటి కూడా లైసెన్స్‌ను నిలుపుదల చేశారు. ఇతర స్వచ్ఛంత సంస్థలు వేరు, ఆర్డిటి పరిస్థితి వేరు అని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎంపిలు కేంద్రానికి స్పష్టం చేయడంతో కేంద్రం పునరాలోచనలో పడింది. అందులో భాగంగా ఆర్డిటికి కొత్తగా ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్ కోసం అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని కేంద్రం ఉన్నతాధికారులు చెప్పడంతో ఆ మేరకు ఆర్డిటి దరఖాస్తు చేసుకునే అవకాశం రావడం శుభ పరిణామమే. అయితే ఆర్డిటికి కొత్తగా ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను ఇప్పించే విషయంలో రాష్ట్ర ఎంపిలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఎందుకు వేగంగా స్పందించడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా అనంతపురం జిల్లాలోని మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, సత్యకుమార్ యాదవ్, ఎంపిలు బి.కె.పార్థసారథి, అంబికా లక్ష్మినారాయణ తదితర ఎమ్మెల్యేలు గట్టిగా చొరవ తీసుకుని ఢిల్లీకి వెళ్లి ప్రయత్నాలు ఎందుకు చేయడం లేదు. ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు రాకపోతే అనంతపురం జిల్లాలో ఆర్డిటి తరుపున అభివృద్ధి ఆగిపోతుంది. ప్రతియేటా 350 కోట్ల నుంచి 500 కోట్ల బడ్జెట్‌తో ఆర్డిటి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో ఏళ్లుగా చేపడుతోందంటే దానికి కారణం ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు గతంలో ఉండటం వల్ల విదేశాల నుంచి దాతలు, పలు సంస్థలు అందిస్తున్న డబ్బు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఆర్డిటి వ్యవస్థాపకులు దివంగత విన్సెంట్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్ నేతృత్వంలోని ఆర్డిటి డైరెక్టర్లు దశాబ్దాలుగా అనంతపురం జిల్లాలోని కరువు పరిస్థితులను, పేదరికాన్ని మహిళలు, రైతులు, కూలీల కరువు పరిస్థితులపై ఎన్నో నివేదికలు విదేశాల్లోని సంస్థలకు పంపుతూ రావడం, ఆ మేరకు వారి ప్రతినిధులను కూడా వచ్చి ఇక్కడ పరిస్థితులను తెలుసుకుని దాతల ద్వారా నిధులు ఇస్తూ వచ్చారు. ఆ మేరకు ఆర్డిటి సంస్థ ద్వారా విదేశాల నుంచి పెద్ద ఎత్తున ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులతో ఆర్థిక సాయం అందడంతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ, సేవా కార్యక్రమాలు చేపడుతూనే వచ్చారు. అందులో భాగంగా ఆరోగ్యానికి సంబంధించి ఆర్డిటి నిర్వహించే ఆసుపత్రుల్లో ఏడాదికి 8.5లక్షల ఔట్ పేషంట్స్, 60వేల ఇన్‌పేషంట్స్ సేవాలు పొందేవారు. ఏడాదికి 15వేల కాన్పులు, 15వేల సర్జరీలు ఆర్డిటి ఆసుపత్రుల్లో జరిగేవి. 4900 మంది హెచ్ఐవి పేషంట్లకు వివిధ రూపాల్లో వైద్య సేవలు అందిస్తూ వచ్చారు. ఏడాదికి దాదాపు 170 మంది తలసీమియా వ్యాధితో బాధపడే పిల్లలకు వైద్య చికిత్సలు నిర్వహించే వారు. అందులో భాగంగా 690 మంది హెల్త్‌కేర్ ప్రొఫెసియెన్సీ ఎంప్లాయీస్, 37 మంది డిఎన్‌బి రెసిడెన్స్ డాక్టర్లు, ఆర్డిటి తరుపున వైద్య సేవలు అందించేవారు. ఒక్క వైద్య రంగంలోనే ఈ విధంగా ఆర్డిటి ఎన్నోసేవలు అందిస్తోంది. ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు రాకపోతే ఈ సేవలన్నీ నిలిచిపోతాయి. బత్తలపల్లి, కళ్యాణదుర్గం లాంటి ఎన్నో ఆసుపత్రులు మూతపడే అవకాశం ఉంది. అదే విధంగా విద్యారంగంలో 2004 నుంచి ఆర్డిటి ఉన్నత విద్య కోసం ఏడాదికి 4వేల మందికి ఉన్నత విద్య కోసం స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని దరఖాస్తులు స్వీకరించింది. అయితే ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు నిలిపివేయడంతో ఈ స్కీమ్‌ను పూర్తిగా ఈ ఏడాదినిలుపుదల చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఇదే విధంగా మహిళలు, సెల్‌ఫెల్ గ్రూపులు, ఎకాలజీ కింద రైతులకు అందించే సేవా కార్యక్రమాలు, పండ్ల తోటలకు మొక్కలు అందించే సదుపాయం, డ్రిప్ ఇరిగేషన్ అందించే సదుపాయాలు కూడా ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు రాకపోతే నిలిచిపోయే అవకాశం ఉంది. పేద వర్గాలకు ఎన్నో ఎళ్లుగా అందిస్తున్న గృహ సదుపాయం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించే కార్యక్రమాలు కూడా ఆగిపోనున్నాయి. ఈ విధంగా ఆర్డిటి సంస్థను 1969లో అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసినప్పటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌తో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. ఒక్క అనంతపురం జిల్లాలోనే ప్రధాన భూమికగా వ్యవహరించారు. ఆ తర్వాత అనంతపురంతోపాటు కర్నూలు, మహబూబ్ నగర్, ప్రకాశం తదితర జిల్లాల్లో ఆర్డిటి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఆర్డిటి సేవలను విస్తరిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌లు ఆర్డిటికి రాకపోతే భవిష్యత్తు అంధకారంగా మారే అవకాశం ఉంది. ఇక్కడ గమనించాల్సింది 2697 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తూ, వారి అభివృద్ధికి కృషి చేస్తోంది. ఈ ఏడాది కేంద్రం ప్రభుత్వం కొత్తగా దరఖాస్తు చేసుకున్న ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతుల విషయంలో ఎన్నో నివేదికలు కేంద్రం అడిగినప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంలో మీ పాత్ర ఏమిటి అన్నది ఒక నివేదిక కూడా కేంద్రం ప్రతినిధులు అడగలేదని తెలియవచ్చింది. ఈ విషయంలో ఆర్డిటి సంస్థ ప్రతినిధులు బాధపడుతున్నట్లు తెలియవచ్చింది. ఏది ఏమైనా పార్లమెంట్ సమావేశాలు మరో వారంలో ముగుస్తున్నందున ఢిల్లీలోని మన ఎంపిలు, ఏ మేరకు గట్టిగా కేంద్రంపై ఒత్తిడి తెస్తారో, కొత్త లైసెన్స్‌ను ఏ మేరకు ఇప్పిస్తారని వేచి చూడాల్సిందే.

మనసున్న మారాజు ఎమ్మెల్యే సురేంద్రన్నకు జన్మదిన శుభాకాంక్షలు

కరువుకు దుర్గమైన కళ్యాణదుర్గాన్ని అభివృద్ధి కోసం ఆహారహము శ్రమిస్తున్న మనసున్న మారాజు మా ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్రబాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు.

అబ్దుల్ రెహమాన్ (బుజ్జి)
మున్సిపల్ మాజీ చైర్మన్
టిడిపి మైనార్టీ నాయకుడు, కళ్యాణదుర్గం.

వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 04 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. ఇంచార్జ్ జిల్లా కలెక్టర్‌తోపాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, మల్లికార్జునుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 463 అర్జీలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ఎలాంటి పెండింగ్ లేకుండా గడువుతీరక ముందే సకాలంలో, ఎప్పటికప్పుడు అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. జీరో పావర్టీ పి4కి సంబంధించి మార్గదర్శుల గుర్తింపును వేగవంతం చేయాలని, ఇందులో వెనుకబడిన ఆయామండలాల అధికారులకునోటీసులు ఇవ్వాలన్నారు. మార్గదర్శుల గుర్తింపులో పురోగతి తీసుకురావాలని, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేయాలనిఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ఆనంద్, సిపిఓఅశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, డిటిసి వీర్రాజు, డివిఈఓ వెంకటరమణ నాయక్, మైన్స్ డిడి ఆదినారాయణ, డ్వామా పిడి సలీమ్ భాష, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఆత్మారావు, డిఈఓ ప్రసాద్ బాబు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయాశాఖల జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

గోవాగవర్నర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో

ఇటీవల గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజుని నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పూసపాటి అశోక్ గజపతిరాజుని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసి, శాలువా కప్పి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

గోవా గవర్నర్‌ను సత్కరిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

పల్లె పిల్లలకు బెస్ట్ ఎడ్యుకేషన్ కోసమే...కేంద్రీయ విద్యాలయం

-విద్యార్థుల సమగ్ర వికాసానికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-నాసిన్ కేంద్రీయ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

విద్యాలయం ప్రారంభోత్సవంలో కలెక్టర్ టిఎస్ చేతన్ ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్

గోరంట్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త

విద్యార్థుల సమగ్ర వికాసానికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అన్నారు. సోమవారం పాలసముద్రం సమీపంలో గల మాదక ద్రవ్యాలు, కస్టమ్స్ మరియు పరోక్ష పన్నుల జాతీయ అకాడమీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 2025-26 విద్యా సంవత్సరానికి తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ముఖ్యఅతిథిగా హాజరై తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందుకోసం కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసిందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ మాధ్యమ విద్యార్థులకు మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా భాషాపరంగా, అభ్యాసపరంగా వారిని సమానంగా తీర్చిదిద్దే ప్రయత్నం కొనసాగుతోందన్నారు. మన ప్రాంతానికి ప్రత్యేకించి నాణ్యమైన ఇంగ్లీష్ విద్య అవసరం వుందని, గ్లోబల్ స్థాయిలో ఎదగాలంటే భాషా సామర్థ్యం తప్పనిసరి అని, అయితే అదే సమయంలో తమ మాతృభాష తెలుగు మీద గౌరవం కోల్పోకుండా, రెండు భాషల్లోనూ చక్కటి ప్రావీణ్యం పెంపొందించేందుకు పాఠశాలలోని అధ్యాపకులు కృషి చేయాలన్నారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ల ద్వారా తల్లిదండ్రులు, బోధన సిబ్బంది మధ్య పరస్పర అవగాహన పెరుగుతుందని, విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి శారీరక, మానసిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో సమాజం మొత్తం భాగస్వామిగా వుండాలని కలెక్టర్ సూచించారు. గతంలో జాతీయ రహదారి పక్కన కేంద్రీయ విద్యాలయానికి భూమి కేటాయించామని అయితే విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని నాసిన్ వెనుక వైపు భూమిని కేటాయించి ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. అయినప్పటికీ హైవే ప్రక్కన వుండే విద్యా సంస్థల కోసం భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యతో పాటు వారికి ఇష్టమైన క్రీడల్లో రాణించడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. క్రీడలు విద్యార్థుల ఆరోగ్యానికి దోహదపడుతాయన్నారు. పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుల పాత్ర ఎంత వుంటుందో ఇంటి వద్ద తల్లిదండ్రుల పాత్ర అంతే వుంటుందన్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాసిన్ జాయింట్ డైరెక్టర్ డి.సత్య దివ్య రమ్య, డిప్యూటి డైరెక్టర్ ఇ.శేషు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి.కృష్ణారావు, గోరంట్ల తహశీల్దార్ మారుతి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఇక పాఠశాలల్లోకి అనధికార వ్యక్తులకు నో ఎంట్రీ...!

- తల్లి దండ్రులు, ఎస్ఎంసి సభ్యులకు మాత్రమే అనుమతి - మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే నివేదికలు పంపించండి

- ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు - హర్షం వ్యక్తం చేస్తున్న హెచ్ఎంలు, టీచర్లు, కరస్పాండెంట్స్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఇక నుంచి పాఠశాలల్లోకి ప్రైవేట్ వ్యక్తులకు అనుమతి లేదు. కేవలం విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులకు మాత్రమే అనుమతి. మార్గదర్శకాలను ఎవరైనా ఉల్లంఘిస్తే తనకు నివేదికలు పంపించాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామ రాజు ఆర్జేడీలు, డీఈవోలను ఆదేశిస్తూ ఈనెల 1న ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులను స్వాగతిస్తూ ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, టీచర్లు, ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

2025-26 విద్యా సంవత్సరంలో జిల్లాలో 1766 ప్రభుత్వ పాఠశాలల్లో 1,91,563 మంది విద్యార్థులు, 765 ప్రైవేట్ పాఠశాలల్లో 1,71,277 మంది విద్యార్థులు చదువుతున్నారు. సంస్థ అధిపతి ముందస్తు అనుమతి లేకుండా అనధికార వ్యక్తులు, సమూహాలు పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించినట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ దృష్టికి వచ్చింది. తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటి (ఎస్ఎంసి) సభ్యులు తప్ప, విద్యార్థులు-పాఠశాలలకు బహుమతులు లేదా విరాళాలు ఇవ్వడానికి కూడా అనధికార ప్రవేశం అనుమతించబడదు. అలా రావడం విద్యా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తుంది. అటువంటి అనధికార ప్రవేశాన్ని నిరోధించడానికి, పాఠశాలల్లో విద్యా బోధన అంతరాయం లేకుండా కొనసాగేలా చూడటానికి పలు సూచనలను తక్షణమే అమలు చేయాలని ఆర్జేడీ, డీఈవోలకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION
ANDHRA PRADESH : SAMALKOT
Present : Sri Vijay Rama Raju Y. IAS
Dated:01.08.2025

Sub: Schools Education-No Access to School Premises to unauthorized persons except parents and SMC members-Certain instructions - issued.

Attention of the Regional Joint Directors of School Education (RJDSE) and District Educational Officers (DEOs) in the State are hereunder directed to read above. It has come to the notice of the undersigned that unauthorized individuals and groups are entering school premises without prior permission from the Head of the Institution. Such unauthorized entry even for giving gifts/ donations to the students schools except by parents and School Management Committee (SMC) members, which are causing disruptions to the ongoing academic activities are to be prevented.

In order to prevent such unauthorized entry and to ensure uninterrupted continuation of academic instruction in the schools, the following instructions are to be implemented with immediate effect.

1. Restricted Entry:

No individual or group, other than parents or members of the SMC, shall be permitted entry into the school premises under any circumstances. If any contributions or material is to be given, they shall be submitted directly to the Headmaster/Headmistress (HM) without interacting with children or entering the classrooms.

Photographs with children are strictly prohibited.

2. Redressal of Grievances:

All grievances, complaints, or requests are to be submitted only to the Administrative Office. Staff and students should not engage directly with external individuals or organizations for grievance-related matters.

3. Prohibition of Political Symbols:

The display of any political symbols or materials, including flags, shawls, banners, or posters related to political parties or organizations are strictly prohibited within school premises.

Therefore, all the Regional Joint Directors of School Education (RJDSE) and District Educational Officers (DEOs) in the State are hereunto directed to issue clear and strict instructions to all Heads of Institutions and field functionaries under their jurisdiction to ensure strict compliance with the above guidelines. Any violations are to be reported to the undersigned with immediate effect.

VIJAY RAMA RAJU V
Director of School Education

To
All the Regional Joint Directors of School Education in the State
All the District Educational Officers in the State

రాజకీయ చిహ్నాల నిషేధం : పాఠశాల ఆవరణలో రాజకీయ పార్టీలు లేదా సంస్థలకు సంబంధించిన జెండాలు, శాలువాలు, బ్యానర్లు లేదా పోస్టులు వంటి ఏవైనా రాజకీయ చిహ్నాలు లేదా సామాగ్రిని ప్రదర్శించడం ఖచ్చితంగా నిషేధించబడింది.

ఉల్లంఘిస్తే కమిషనర్ దృష్టికి తీసుకురావాలి : ఆర్జేడీ, డీఈవోలు విద్యాశాఖ కమిషనర్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించేలా చూసుకోవడానికి వారి అధికార పరిధిలోని అన్ని సంస్థల అధిపతులు, క్షేత్ర కార్యకర్తలకు స్పష్టమైన, కఠినమైన సూచనలు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఏవైనా ఉల్లంఘనలు జరిగితే తక్షణమే తనకు నివేదించాలని కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కమిషనర్ మార్గదర్శలను పాటించాలి : డీఈవో ఎం.ప్రసాద్ బాబు

పాఠశాలల నిర్వహణ, విద్యా బోధనకు ఆటకం కలగకుండా రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ పలు మార్గదర్శకాలను విడుదల చేస్తూ ఈనెల 1న ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వుల ప్రకారంగా పాఠశాలల్లోకి తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు తప్ప మరే ఇతర అనధికార వ్యక్తులు వెళ్లకూడదు. విరాళాలను ఇవ్వాలనుకుంటే నేరుగా హెచ్ఎంకు మాత్రమే ఇవ్వాలి. పాఠశాలల్లో సమస్యలుంటే ఫిర్యాదులను పరిపాలన కార్యాలయంలో సమర్పించాలి. రాజకీయ చిహ్నాలు కూడా పూర్తిగా నిషేదం. ఈ మార్గదర

వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును చోరీ చేసిన దుండగులు

ఇంటిలో నిద్రిస్తుండగా చైన్ స్నాచింగ్ చేసిన దొంగలు

కళ్యాణదుర్గం, ఆగస్టు 4 ప్రభాతవార్త:

చైన్ స్నాచింగ్ బాధితురాలు వెంకట లక్ష్మమ్మ

కళ్యాణదుర్గం మండలం నారాయణపురం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి ఇంటిలో నిద్రిస్తున్న వృద్ధురాలు వెంకట లక్ష్మమ్మ(70) మెడలోని మూడున్నర తులాల బంగారు గొలుసులు గుర్తుతెలియని దుండగులు చైన్ స్నాచింగ్ చేసి చోరీచేశారు. బాధితురాలు తనయుడు ప్రభాకర్ కథన మేరకు ఆదివారం అర్ధరాత్రి 11 12గంటల మధ్య తలుపులు ముందుకేసి నిద్రిస్తున్న సమయంలో పసిగట్టిన దుండగులు వృద్ధురాలి మెడలోని మూడున్నర తులాల గొలుసును చైన్ స్నాచింగ్ చేసి పారిపోయారు. మృతురాలి కేకలకు కుటుంబ సభ్యులు మేల్కొని దొంగల కోసం ప్రయత్నించిన ఆచూకీ దొరకలేదని తెలుస్తోంది. ఈ మేరకు కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ప్రభాకర్ తెలిపారు.

ఆర్డీటీ ఎఫ్‌సిఆర్‌ఏ ను పునరుద్ధరింపజేయాలి

నిరసన ర్యాలీ చేపడు అఖిలపక్ష నేతలు, ప్రజాసంఘాలు

కంబదూరు ఆగస్టు 04, ప్రభాతవార్త

తహశీల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు 50 ఏళ్లకు పైగా సేవలందించిన ఆర్డీటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ ను కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేయడాన్ని ప్రజాసంఘాలు, అఖిలపక్ష నేతలు ఖండించారు. ఆర్డిటీ సంస్థ కు యధావిధిగా విదేశీ నిధులు వచ్చే విధంగా ఎఫ్‌సిఆర్‌ఏను పుణరుద్ధరింప చేయాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు సోమవారం కంబదూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు సేవ్ ఆర్‌డిటి పేరుతో ప్రజా సంఘాలు, అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం రూరల్ డెవలప్మెంట్‌కు ట్రస్ట్ ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ బాలకిషన్ కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్డిటీ సంస్థకు విదేశీ నిధులు రాకుండా అడ్డుకోవడం శోచనియమన్నారు. ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్ధరించేంతవరకు న్యాయపోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈనిరసన ర్యాలీలో ఆర్డిటీ మహిళ సంఘాలు పాల్గొన్నారు.

సంతే కొండాపురం నందు గ్రామ సభ

బ్రహ్మ సముద్రం ఆగస్టు 4 ప్రభాతవార్త

గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ మల్లెల వనిత

మండల పరిధిలోని సంతేకొండాపురం పంచాయతీలో సచివాలయం దగ్గర సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున ఆధ్వర్యంలో ఈరోజు ప్రత్యేక గ్రామప్రజల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కోనాపురం,సుగేపల్లి, కొండాపురం గ్రామప్రజలకు తెలియచేస్తూ ప్రతి కుటుంబ ఇంటి పరిసరాలలోపరి శుభ్రంగా ఉంచుకొని ప్రతిశుక్రవారం డ్రైడ్‌డేపాటించాలని అదేవిధంగా ఇంటి ముందు రోడ్లపైన నీరు వదలకుండా ప్రతి కుటుంబం కూడా ఉపాధిహామీద్వారా ఇంకుడు గుంతలుఏర్పాటు చేసుకోవాలని పరిసరాలను శుభ్రంగాఉంచుకొని పర్యావరణాన్ని కాపాడాలనితెలియజేసారు గ్రామ పరిసరాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయెడల పాలకవర్గం దృష్టికి తీసుకోని రావాలి అని తెలియజేయదంజరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు ఓబులేసు పంచాయతీ కార్యదర్శి అనిత యమ్ ఎల్ హెచ్ పి సల్మా ఏఎన్ఎం మల్లేశ్వరి వెటర్నరీ అసిస్టెంట్ ప్రియాంక మహిళా పోలీస్ శ్రీదేవి వెల్ఫేర్ అసిస్టెంట్ హనుమంతు సర్వే అసిస్టెంట్ మనోజ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాల వారోత్సవాల పోస్టర్ విడుదల చేసిన తహసీల్దార్ సుమతి

బ్రహ్మ సముద్రం ఆగస్టు 4 ప్రభాతవార్త

తల్లిపాల వారోత్సవాల పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ సుమతి ఆధ్వర్యంలో.ప్రపంచ తల్లి పాల వారోత్సవాల బ్రోచర్ను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తహసీల్దార్సుమతి. విఆర్ఓ వేణుగోపాల్ సూపర్ వైజర్లు ఖాశింభి.రామాంజిన మ్మఅంగన్ వాడి కార్య కర్తలు సత్య వతి.శాంతమ్మ .చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా

బెలుగుప్ప, ఆగస్టు 4 ప్రభాతవార్త

బెలుగుప్పా సెక్టార్ బెలుగుప్ప అంగన్వాడీ కేంద్రం-3లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం. పుట్టిన అరగంట లోపు తల్లి పట్టాలి అని బిడ్డకు ముర్రు పాలు మొదటి టీకా అన్నారు. తల్లి పాలను మాత్రమే ఇవ్వడం 6 నెలలు వరకు కొనసాగించాలి అన్నారు. ఇతరపానీయాలు తగించకుడదని బాలింతలకు,గర్భిణీ అవగాహన కల్పించారు.ఈకార్యక్రమములో ఐసీడీఎస్‌సూపర్వైజర్ రమాదేవి, ఎఎన్ఎం లు, జిఎంఎస్‌కె, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల గురించి వివరిస్తున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి

పంట నమోదు తప్పని సరిగా చేయించుకోవాలి

రైతు సేవా కేంద్రం సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

కంబదూరు, ఆగస్టు 04 ప్రభాతవార్త

కంబదూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నందు సోమవారం రైతు సేవ కేంద్రం సిబ్బందికి తహశీల్దార్ బాలకిషన్, మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పంట నమోదు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులు రైతు సేవ కేంద్రం సిబ్బందికి సూచించారు. ప్రతి సర్వే నెంబర్, రైతుల పంట పొలాలను సందర్శించి పంట నమోదు చేయాలన్నారు. రైతులను గుర్తించి కౌలు కార్డులు ఇవ్వాలని గ్రామ రెవెన్యూ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ , వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన నూతిమడుగు యువకులు

కంబదూరు, ఆగస్టు 04 ,ప్రభాతవార్త

బోయ శేఖర్ , ఎరుకల అశోక్ , కమ్మరి దత్త

కంబదూరుమండలం నూతిమడుగు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు నిరుపేద కుటుంబాల నుంచి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. గత కొద్ది రోజుల క్రితం విడుదలైన కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో బోయ శేఖర్, ఎరుకుల అశోక్, కమ్మరి దత్తలు పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత సాధించారు. దీంతో మండల ప్రజలతో పాటు ,ఏపీ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నూతిమడుగు రమేష్ వారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీ చిక్కనేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు అన్నదానం

కనేకల్లు ఆగస్టు 04 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయము నందు వైసీపీ సీనియర్ నాయకులు మారంపల్లి మారెన్న శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే స్వామివారికి గంగపూజ రుద్రాభిషేకం ఆకు పూజ తదితర పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం వందలాదిని భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి. సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తిని పల్లకి పై పట్టణ ప్రధాన వీధుల గుండా ఊరేగించారు.

కనేకల్లు క్రాస్‌లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

కనేకల్లు ఆగస్టు 04 ప్రభాతవార్త

ఇంటింటికి తిరుగుతున్న వైసిపి నాయకులు

కనేకల్ మండల పరిధిలోని కనేకల్ క్రాస్ నందు సోమవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో వై.యస్.ఆర్ సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. ఉషారాణి,జడ్పిటిసి నబ్యరాలు డి.ప్రద్మావతి,వై.యస్.ఆర్ జిల్లా కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి నాయకుల సమక్షంలో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేసింది అన్న వైనాన్ని ప్రజలకు వివరించారు. అన్నివర్గాలకు మేలుచేసేవిధంగా జగనన్న ప్రభుత్వంలో కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేశారని నాయకులు గుర్తు చేశారు. ఏడాది తిరగక ముందే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం కాయం అన్నారు . ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ సీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి,మాజీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, ఆర్కే బద్రి,వైఎస్ఆర్ సీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, పాలేగార్ గోవిందరాజులు, కావలి ఉదయ్ కుమార్, విలేకర్ రవి,పులిచెర్ల బాబు రెడ్డి, కనేకల్ మండల యువజన విభాగ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎర్రగుంట హనుమంతు,కణేకల్ యూత్ అధ్యక్షుడు తేజ, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు, సోలార్ అభివృద్ధి పేరుతో పేదల భూములు కంపెనీలకు కట్టబెట్టరాదు

కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో పేదలు సాగు చేసుకునే వ్యవసాయ భూములను పరిశ్రమల అభివృద్ధి, సోలార్ ప్రాజెక్టుల పేరుతో ఆదాని, అంబానీ కంపెనీలకు కట్టబెట్టరాదని సిపిఎం పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, నంద్యాల జిల్లా కార్యదర్శి నరసింహనాయక్ తదితరులు డిమాండ్ చేశారు. స్థానిక నిజామి ఫంక్షన్‌హాల్‌లో సోమవారం భూసేకరణ వాటి పరిణామాలు అన్న అంశంపై రాష్ట్రస్థాయిలో సదస్సు నిర్వహించారు. చర్చా వేదిక సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వం భూసేకరణ చేపట్టాలన్నారు. ఆధారపడిన వ్యవసాయ కార్మిక కుటుంబాలకు తగు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వేలాది ఎకరాల వ్యవసాయ భూములను కంపెనీలకు అప్పగించి రైతులను బికారులుగా మారుస్తున్నారని వారు విమర్శించారు. రైతుల నుండి భూమి సేకరించిన గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు 30 సంవత్సరాల పాటు నెలకు 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ విలువకు నాలుగు రెట్లు విలువను భూములకు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. గడువు తీరిన తరువాత రైతులకు భూములు అప్పగించే విధంగా గ్యారెంటీగా హక్కుపత్రం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సూరి, సహాయ కార్యదర్శి భాస్కర్, మండల కార్యదర్శి మల్లేష్, సిఐటియు కార్యదర్శి నిర్మల, ఐద్వా నాయకులు రేణుక, రైతు సంఘం నాయకులు రామకృష్ణ, మల్లికార్జున, అశోక్, రేవతి, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త మరణవార్తతో...మంత్రి సవితమ్మ, గోరంట్లకు రాక

-తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు నివాళులు అర్పించిన మంత్రి సవితమ్మ

-అధైర్యపడకు అండగా ఉంటామని భరోసా కల్పించిన మంత్రి సవితమ్మ

-బాధిత కుటుంబానికి మంత్రి రూ.20 వేలు, నిమ్మల శ్రీధర్ రూ.10 వేలు, సుబ్బారెడ్డి రూ.10 వేల సాయం

గోరంట్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త

కార్యకర్త పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సవితమ్మ

మండలం కేంద్రంలోని 2వవార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త, 234 బూత్ కో కన్వీనర్ తలారి రఘు అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న రాష్ట్ర బిసి సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ గోరంట్ల పట్టణంలోని తలారి రఘు ఇంటి వద్దకు చేరుకొని ఆయన భౌతిక కాయానికి పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకండి అండగా వుంటామని మంత్రి సవితమ్మ ఆర్థిక సహాయం అందచేసి భరోసా ఇచ్చారు.

కార్యకర్త కుటుంబానికి సాయం అందచేస్తున్న టిడిపి నేత నిమ్మల శ్రీధర్

మంత్రితో పాటు మానవత్వం చాటుకున్న తెలుగు తమ్ముళ్లు :

తెలుగుదేశం పార్టీకి క్షేత్రస్థాయిలో నిబద్ధతతో పనిచేసిన కార్యకర్త అకాల మరణం చెందడంతో మంత్రి సవితమ్మ మానవత్వం చూపి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు, అయితే అదే దోవలో మంత్రి సూచన మేరకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మల శ్రీధర్, సుబ్బారెడ్డిలు తమ వంతు బాధ్యతగా బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఇందులో భాగంగా మంత్రి సవితమ్మ 20 వేలు, అలాగే మంత్రి ఆదేశాల మేరకు నిమ్మల శ్రీధర్ 10 వేలు, సుబ్బారెడ్డి 10 వేల రూపాయల నగదును మృతుడు తలారి రఘు తండ్రికి అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచు నరేష్, నిమ్మల శ్రీధర్, సుబ్బారెడ్డి, నిమ్మల చంద్రశేఖర్, పచ్చా అశోక్, బోర్‌వెల్ అశ్వర్థరెడ్డి, నిడిమామిడిప్ప, హసేన్, దేవరకొండ ఉమాశంకర్, సింగిల్‌విండో అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, బెల్లాలచెరువు చంద్ర, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, ఉమర్‌ఖాన్, నబీరసూల్, రవినాయక్, డీలర్ రమేష్, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, సురేష్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, వాల్మీకి సోమశేఖర్, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలలు గడిచినా రాని మరుగుదొడ్ల బిల్లులు

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసుకోమని ఎంపిడిఒ, ఏపిఒ ఉచిత సలహా
- బిల్లులు చెల్లించకపోతే ఎంపిడిఒ కార్యాలయానికి తాళం వేస్తాం
- మరుగుదొడ్ల లబ్ధిదారులు

లేపాక్షి, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఎంపిడిఒతో వాగ్వాదం చేస్తున్న లబ్ధిదారులు

మండలంలోని గౌరీగానిపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు తమకు ఆరు నెలల గడిచినా మరుగుదొడ్ల బిల్లులు రాలేదని ఎంపిడిఒ నరసింహ మూర్తిని కలిసి విన్నవించారు. దీంతో ఎంపిడిఒ నరసింహ మూర్తి, ఏపిఒ చంద్రశేఖర్‌లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసుకోమని ఉచిత సలహా ఇచ్చినట్టు మరుగుదొడ్ల లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. గత మార్చి నెలలో మరుగుదొడ్లకు సంబంధించిన పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే నాటి నుండి నేటి వరకు పదుల సార్లు ఎంపిడిఒ కార్యాలయం చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. సోమవారం ఉదయం ఎంపిడిఒ, ఏపిఒలను ఈ విషయంపై సంప్రదించగా బిల్లులు రాలేదని ప్రస్తుతానికి ఇవ్వలేమని వారు సమాధానం చెప్పారు. లబ్ధిదారులు వారిని నిలదీయగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసుకోండని ఉచిత సలహా ఇచ్చారని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పులు చేసి మరుగుదొడ్ల పనులు చేయించుకున్నామన్నారు. పనులు పూర్తి చేసిన వారంలోపే బిల్లులు వేయిస్తామని వారు పేర్కొన్నారన్నారు. ప్రభుత్వం వారికి ఇచ్చిన టార్గెట్ పూర్తి చేసుకున్నారు కాని మాకు బిల్లులు మాత్రం వేయించలేదని పేర్కొన్నారు. రెండు రోజుల్లో బిల్లులు రాకపోతే ఎంపిడిఒ కార్యాలయాన్ని ముట్టడించి తాళాలు వేస్తామని వారు హెచ్చరించారు.

అన్నదాన సత్రంలో నూతన డైనింగ్ హాల్ ప్రారంభం

లేపాక్షి, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలోని అన్నదాన సత్రంలో నూతనంగా నిర్మించిన డైనింగ్ హాల్‌ను సోమవారం దాత నారాయణప్ప ప్రారంభించారు. లేపాక్షి అన్నదాన సత్రం దాతల సహకారంతో నడుస్తోంది. ఈ నేపథ్యంలో చిక్కబుళ్లాపురం గ్రామానికి చెందిన దాత నారాయణప్ప 10 లక్షల రూపాయల వ్యయంతో డైనింగ్ హాల్‌ను నిర్మించారు. సోమవారం డైనింగ్ హాల్ ప్రారంభోత్సవ సందర్భంగా ఆగమికులు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు శాంతి హోమాన్ని నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. పూర్ణాహుతిలో అన్నదాన సత్రం కమిటీ సభ్యులు రామాంజనేయులు, ప్రసాద్, ఆంజనేయరెడ్డి, రవీంద్ర, వీరన్న, లక్ష్మినారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శరభయ్యలతో పాటు అధిక సంఖ్యలో పర్యాటకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 04, ప్రభాతవార్త

మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హర్షలత

కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్ వి జిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టుల దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సోమవారం కళాశాల ప్రిన్సిపల్ హర్షలత మీడియాకు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ మరియు కామర్స్ సబ్జెక్టులు బోధించడం కొరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పైన తెలిపిన రెండు సబ్జెక్టులలో 55 మార్కులతో పీజీ చదివిన వారు అర్హులు అని తెలిపారు. పీజీ తో పాటుగా నెట్, సెట్, పీహెచ్.డి అదనపు అర్హతలు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 7 వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అప్లికేషన్లు పరిశీలించిన అనంతరం అర్హత కలిగిన అభ్యర్థులకు ఆగష్టు 11వతేదీ ఇంటర్వ్యూలు నిర్వహించబడుతాయని ప్రిన్సిపల్ వెల్లడించారు.

పేకాట స్థావరాలపై పంజా విసిరిన పోలీసులు

రూ, 2, లక్షల , 3000 నగదు.. 15 మంది జూదరులు అరెస్ట్...

పోలీసుల అదుపులో పేకాట రాయుళ్ళు దృశ్యం

పుట్టపర్తి, ఆగస్ట్ 04, ప్రభాతవార్త

పక్క సమాచారం మేరకు ఏకకాలంలో పేకాట స్థావరాలపై పోలీసులు పంజా విసిరారు. ఈ దాడులలో పేకాట రాయులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి నుండి భారీ మొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశాల మేరకు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పర్యవేక్షణలో పుట్టపర్తి రూరల్ పరిధిలోని పై పల్లి గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్నారన్న సమాచారం రావడంతో, కొత్తచెరువు అప్ గ్రేడ్ సి ఐ మారుతి శంకర్ తన సిబ్బందితో పేకాట స్థావరంపై మెరుపు దాడులు నిర్వహించి, 15, మందిని అరెస్టు చేయడంతో పాటు, రూ,2, లక్షల మూడు వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ గారు తెలిపారు. జూద కేంద్రం నిర్వహించే ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు డిఎస్పి తెలియజేశారు. ఈ సంఘటనలో అరెస్ట్ అయిన వారిలో ఈ. ప్రసాద్ , ఎన్. సంతోష్ కుమార్ ఎ. వెంకటేష్ హెచ్. అంజినప్ప , సాకే శ్రీరాములు , సాకే చిన్న తిప్పన్న ఎస్. అంజి ఆర్. రవి ఎస్. సాయి, బోయ సాయి కృష్ణ యు. కుళ్లాయప్ప ఈ. సాయినాథ్ ఈ. సుబ్బరాయుడు వి. నాగేంద్ర , వి. చంద్ర లు ఉన్నారు. అలాగే బుక్కపట్నం మండలంలోని ముదిరే బైలు,రెడ్డిపల్లి గ్రామ సరిహద్దులు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు, బుక్కపట్నం ఎస్ ఐ కృష్ణమూర్తి తన సిబ్బందితో వెళ్లి పేకాట జూద కేంద్రంపై మెరుపు దాడులు నిర్వహించి, 11, మంది జూదరులను అరెస్టు చేయడంతో పాటు వారి నుండి 2, లక్షల ,3000ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ వెల్లడించారు. జూద కేంద్రం నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని , పేకాట ఆడుతున్న కంచం రెడ్డి శివరామిరెడ్డి, జంపాల పాలకొండ్రాయుడు, జిల్లెల సంతోష్ రెడ్డి, ఆకుమల్ల రాజేష్, కోగటం జమాల్ బాషా, కందాటి వెంకట చెంచు శ్రీనివాస్ మహతి, షేక్ ఇలియాస్, ముత్తుకూరు రామాంజనేయ రెడ్డి, పచ్చిపాల నరసింహారెడ్డి, షేక్ మహబూబ్ బాషా, నాగిశెట్టి శ్రీనాథ్, లను అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి తెలియజేశారు. వారిని కూడా పట్టుకోవడం జరుగుతుందన్నారు. జూదరులపై పోలీస్ కేసు నమోదు చేసినట్లు డి.ఎస్.పి గారు తెలియజేశారు. పుట్టపర్తి సబ్ డివిజన్లోని రెండు చోట్ల ఏకకాలంలో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించడంతోపాటు ఇందులో 26 మందిని అరెస్టు చేయడం జరిగిందని వారి నుండి 4, లక్షల,8 వేలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో ఎక్కడైనా పేకాట, గంజాయి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే అటువంటి వారిపై పోలీస్ శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ వెల్లడించారు.

తల్లిపాలు బిడ్డలకు శ్రేయస్కరం

గుత్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త

తల్లిపాల వారోత్సవాల పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ద్వారా పిల్లలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాంబాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, ఆర్ఐలు నాగార్జున, ఫాయాజ్‌అహ్మద్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుత్తిలో నీటి కోసం మహిళల ధర్నా

తాగునీటి కోసం కాలనీ వాసులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో సోమవారం సాయంత్రం తాగునీటి కోసం ఆ ప్రాంత కాలనీ మహిళలు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రాంతానికి 20 రోజులు అయినప్పటికీ ఇప్పటిదాకా నీరు సరఫరా కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటిదాకా తమ సమస్యను అధికారులు పట్టించుకోవడంలేదని వారు వాపోయారు. ఎస్ఐ సురేష్ జోక్యం చేసుకొని మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. త్వరలో నీటి సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ అధికారులు హామీ ఇచ్చారు.

చట్ట పరిధిలో ఉన్న ఫిర్యాదులపై తక్షణ పరిష్కారం - డి.ఎస్.పి ఆదినారాయణ

పుట్టపర్తి (కల్చరల్), ఆగస్టు 04, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) ద్వారా అందే పిటిషన్లపై తగు విచారణ జరిపి చట్టపరిధిలో ఉన్న ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం చూపిస్తామని మహిళ పిఎస్ డిఎస్పి ఆదినారాయణ తెలియజేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్నబీఆదేశాల మేరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని మహిళా పిఎస్ స్టేషన్ డిఎస్పి ఆదినారా

ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి..

- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద నల్ల చొక్కాలు ధరించి విద్యార్థులతో సేకరించిన పత్రాలతో ధర్నా

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కేజీబీవీ గురుకుల మోడల్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని గత పది రోజులుగా జిల్లాలో ఉన్న ప్రతి హాస్టల్లో సందర్శించి వారి సమస్యలు తెలుసుకొని విద్యార్థులు పూర్తి చేసిన పత్రాలతో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా పది రోజులపాటు ప్రతి హాస్టల్లో ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారని పేర్కొన్నారు. ఏ హాస్టల్‌కు వెళ్లిన సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని తెలిపారు. జిల్లాలో నగరం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఎస్సీ హాస్టల్ మూతబడి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటికి నిధులు కేటాయించి మరమ్మతులు చేసి హాస్టల్‌ని ప్రారంభిస్తే కొన్ని వందల మంది విద్యార్థులు ఉండడానికి అవకాశం ఉందన్నారు. గుత్తి బీసీ మహిళా హాస్టల్లో 200 మందికి పైగా విద్యార్థులు ఉంటే 11 రూములు మాత్రమే ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు జైల్లో ఉన్న ఖైదీలకు వంద రూపాయలకు పైగా రోజుకు బడ్జెట్ కేటాయిస్తుంటే హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు 53 రూపాయలు మాత్రమే కేటాయించడం దారుణం అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరు లక్షలకు పైగా హాస్టల్ విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ ఉంటే వారికి సరైనటు వంటి సౌక ర్యా లు కల్పించడంలో రాష్ట్ర ప్రభు త్వం నిర్లక్ష్యం వహి స్తోందని పేర్కొన్నారు. కేజీబీవీ గురుకుల మోడల్ హాస్టల్స్‌లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేసి వాటిలో ఉన్నటు వంటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల హాస్టల్ సమస్యలు పరిష్కరించకపోతే ఏఐ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యా ప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాది కారి ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు నరసింప నాయాదవ్, వంశీ, మంజు నాథ్, జిల్లా సహాయ కార్యదర్శిలు వెంకట్ నాయక్, చందు, జిల్లా కార్యవర్గ సభ్యులు పవన్, నవీన్, వినోద్, రాజేష్, సమీర్, మురళి, పండు, రోహిత్, నాయకులు రజినీ, హర్ష, హేమంత్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ఎదుట నిరసన తెలియజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు

.పెద్ద మట్ల గొందిలో పలువురికి అస్వస్థత

- చికిత్స నిమిత్తం శింగనమలకు తరలింపు - సిహెచ్‌సిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి బ్రమరాంబ దేవి

శింగనమల, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్ద మట్ల గొంది గ్రామంలో శనివారం, ఆదివారం పలువురు గ్రామస్తులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అనంతరం గ్రామస్తులు వారిని మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌కు హుటా హుటిన తరలించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా తరిమెల పిహెచ్‌సి డాక్టర్ శంకర్‌నాయక్, వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి వాంతులు, విరేచనా లతో అడ్మిట్ అయిన వారి గృహాలను, వారి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బ్రమరాంబ దేవి కమ్యునిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి, పేషం ట్లకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని, తదుపరి గ్రామంలో ఎటు వంటి డయేరియా కేసులు నమోదు కాకుండా చూసుకోవాలని తెలిపారు. సకాలంలో మెరుగైన చికిత్స అందించాలని సిహెచ్‌సి సిబ్బందిని, ఇందుకోసం ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది సహకారం కూడా తీసుకోవాలని సూచించా రు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్ర తతోపాటు, పరిసరాల పరిశుభ్రత చాలా అవసరమని, కచ్చితంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పెద్ద మట్లగొంది గ్రామాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు.

బాధితులతో వివరాలను తెలుసుకుంటున్న జిల్లా వైద్యాధికారి బ్రమరాంబదేవి

: గ్రామంలో పర్యటిస్తున్న వైద్య బృందం

చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

- అసిస్టెంట్ ఎక్సిజ్ సూపరింటెండెంట్ యం.శ్రీరామ్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలంటూ అసిస్టెంట్ ఎక్సిజ్ సూపరింటెండెంట్ యం.శ్రీరామ్ విద్యార్థులకు సూచించారు. సోమవారం స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం అధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం, వాటి దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. అసిస్టెంట్ ఎక్సిజ్ సూపరింటెండెంట్ యం.శ్రీరామ్, ఎక్సిజ్ ఇన్స్పెక్టర్ యం.సత్యనారాయణలు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వాడకం వల్ల పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలి పారు. తల్లిదండ్రులను, కుటుంబాలను ఆదుకోవాల్సి న యువతీ, యువకులు మెల్కోవాలని, పౌరులు సైతం మాదకద్రవ్యాలను వాడకూడదని సూచిం చారు. సమాజాన్ని కాపాడాల్సి న బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ. వి.ప్రసాద్, ఈగల్ టీం యస్ ఐ బి.హనుమంతులు మాట్లాడు తూ.. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్మిసాధన కోసం కృషి చేయాలని అంతేకా కుండా యువత డ్రగ్ వాడకానికి అలవాటు పడోద్దని, ఆ సాంఘిక శర్తులుగా మారవద్దని విద్యార్థులకు సూచించారు. డ్రగ్ వాడకం వల్ల అనారోగ్యం బారినపడి ఆర్థికంగా, శారీరకంగా కృంగి కృశించి పోతున్నారని తెలిపారు. క్యాన్సర్, గుండె, మెదడు సం బంధిత అనారోగ్యాలకు దారి తీస్తాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సిజ్ యస్ఐలు జయనరసింహ, జాకిర్‌హుస్సేన్, నరేష్, ఎన్.ఎస్.ఎస్ పిఓ జి.ఆనంద్ బాబు, సుదర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అసిస్టెంట్ ఎక్సిజ్ సూపరింటెండెంట్ యం.శ్రీరామ్

సాగు చేసిన ప్రతి ఉద్యాన పంటను ఈ పంట నమోదు చేయించాలి

- ఉద్యాన అధికారి శైలజా

శింగనమల, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పంట సాగు చేసిన ప్రతి ఉద్యాన పంటను ఈ పంటగా నమోదు చేయించుకోవాలని ఉద్యాన అధికారి శైలజా పేర్కొన్నారు. సోమవారం ఆమె మండల పరిధిలోని సోదనపల్లి గ్రామంలో పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ.. రైతులందరూ తప్పనిసరిగా ఈ పంటను నమోదు చేయించుకోవాలని పంట నమోదు ఆధారంగా పంటల భీమా, పంట నష్ట పరిహారం వంటి పథకాలు లబ్ది పొందడానికి వీలువుతుందన్నారు. వర్షపాతం తక్కువ ఉంటే పంటలను నీటి ఎద్దడి నుంచి సంరక్షించుకోవాలని, ఫారంపాండ్లు యూనిట్ కొరకు 50 శాతం రాయితీతో ఇస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామంలో ఫారం పాండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులు అట్టె పరుశురాముడు, పురుషోత్తంరెడ్డి, రామాంజినరెడ్డి, రైతుల పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి రైతులకు ఫారం పాండ్ల ఉపయోగాలను తెలిపారు. అలాగే పంట కోత అనంతరం పంటలను నిల్వ చేసుకోవడానికి ప్యాక్ హౌస్‌లను కూడా ఉద్యాన శాఖ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది మునికుమార్, ఉమాదేవి పాల్గొన్నారు.

ఈ పంట నమోదు చేస్తున్న వ్యవసాయ అధికారులు

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం జే,ఎల్.నారాయణమ్మ,ఉమాదేవి

పామిడి

ఆగష్టు 4 ప్రభాతవార్త

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అంగన్వాడీ కార్యకర్త నారాయ ణమ్మ, ఏ,ఎన్,ఎం ఉమాదేవి పేర్కొన్నారు. పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రం 2 నందు సోమవారం తల్లిపాల వారోత్సవాలును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమూల్యమైన తల్లిపాల సంస్కృతి పునరుద్ధరణకు తల్లులను ప్రోత్సహించి వారికి సహకారాన్ని అందిస్తూ తల్లిబిడ్డలను రక్షించుకోవడానికి ప్రతిఏటా తల్లిపాల వారోత్సవాలును చేపట్టడం జరుగుతుందన్నారు. తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరం అని పిల్లల సమగ్ర అరోగ్యాభివృద్ధికి ప్రతిబిడ్డకు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టిం చాల్సి న అవసరం ఎంతైనా వుందని తెలియజేస్తూ తల్లిపాల ప్రాముఖ్య తను వివరి ంచారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ,గర్భణీలు. బాలిం తలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

తలిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న జే,ఎల్,నారాయణమ్మ

నియోజకవర్గ వ్యాప్తంగా విద్యా రంగ సమస్యలను పరిష్కరించండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్

శింగనమల,

ఆగస్టు 4 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని దుర్గాంజినేయ స్వామి కొండపై భారత విద్యార్థి ఫెడరే షన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ హాజరయ్యారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పోరాటాల కోసం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నిరంతరం ముందుండి పోరాటం చేస్తుందన్నానరు. గతం లో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం కోసం విద్యార్థుల పాఠ్య పుస్తకాల కోసం అనేక రకాలుగా ఉద్యమాలు నిర్వహించా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా రాష్ట్ర నాయకులు వైటి.సి. రమేష్, బంగి శివ, తరిమెల గిరి, రాచేపల్లి సూర్య ప్రకాష్, భీమేష్, శివ, వెంకటేష్, వంశీ, అరుణ్, రషీద్, నవీన్, ధనుష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్లీనరీ సమావేశంలో మాట్లాడుతున్న విద్యా సంఘం నేతలు

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి

-పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలి - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి

బుక్కరాయసముద్రం ఆగష్టు 4 ప్రభాతవార్త

కేంద్రంలో ఉన్న ఎన్‌డిఎ,రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి,రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఉరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వాల్మీకి కళ్యాణమండపంలో సిపిఐ 9వ బుక్క రాయ సముద్రం మండల మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి, సి.మల్లికార్జున సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు పి.రామకిష్ణ,సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్పయాదవ్, ముఖ్యఅథితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భ ంగ వారు మాట్లడుతూ రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర కల్పించాలని రైతులకు సకాలంలో పంటలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని ,బుక్కరా యసముద్రం మండలంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతి పైన విచార ణచేసి అవినీతికి పాల్పడిన వా రిపై కఠిన చర్యలు తీసు కోవా లి, బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని కెవిఎస్ నగర్,గిరిప్రసాద్ నగర్,వీరభద్ర కాలని,ఐలమ్మకాలకు ఇంటిపట్టాలు ఇచ్చి పక్కాగృహాలు కట్టించాలని,మండలలో ఉన్న రైతులు,కౌలుతుకూలీలు, వ్యవసా య కూలీలు గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలపై చర్చించి ప్రజా పోరాటాలు చేయాలని మహాసభలో చర్చించారు.

మాట్లడుతున్న జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి

ఆదమరిస్తే మృత్యు ఒడిలోకే

- కందికాపుల - తాడిపత్రి రహదారిలో కూలిన బ్రిడ్జి గోడ

- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

పుట్లూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలోని కందికాపుల - తాడిపత్రి వెళ్లే రహదారిలో బ్రిడ్జి ప్రక్క గోడలు కూలి పోయి ప్రమాదకరంగా మారింది. గత ఏడాది కురిసిన అధిక వర్షాల కారణంగా బ్రిడ్జి ప్రక్క గోడలు సగ భాగం వరకు పడిపోయాయి. నిత్యం అ రహదారిలో ప్రభుత్వ అధికారులు ప్రయాణం చేస్తున్నా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఏదైనా భారీ వాహనాలు వెళితే మాత్రం ఖచ్చితంగా ప్రమాదం సంభవించి ప్రాణాలు పోయే అవకాశం లేకపోలేదు. ఇంత శిథిలావస్థకు చేరిన బ్రిడ్జికి ఏడాది కాలం నుండి మరమ్మతులు చేయక పోవడంపై పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రాణనష్టం జరుగకముందే బ్రిడ్జి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

బ్రిడ్జి గోడ కూలి పోయిన దృశ్యం

మలేరియా, డెంగి నివారణకు చర్యలు చేపట్టండి : జిల్లా మలేరియా అధికారి ఓబులు

అనంతపురం వైద్యం ఆగస్టు 4 ప్రభాతవార్త

మలేరియా డెంగీ వ్యాధుల నివారణకు అప్రమత్తంగా వ్యవహరించి నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా మలేరియా అధికారి ఓబులు మలేరియా సబ్ యూనిట్ అధికారులను ఆదేశించారు సోమవారం జిల్లా వైద్యాధిక శాఖ కార్యాలయంలో సబ్ యూనిట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ మలేరియా డెంగీ వ్యాధులు ప్రబలకుండా సబ్ యూనిట్ అధికారులు ప్రతి గ్రామాన్ని సందర్శించి తగిన నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. మలేరియా వ్యాధి నివారణకు మిలాథియాన్ డబ్ల్యు డి పి 25 అనే మందును ఐ ఆర్ ఎస్ (ఇంటి లోపల స్ప్రేయింగ్) నిర్ణయించిన గ్రామాల యందు పిచికారి చేయించాలని తెలిపారు. దోమ కాటు ద్వారా సంభవించే వ్యాధుల నివారణకు మంచినీటి కుంటల యందు దోమ లార్వాలను తిని వాటి వల్ల వచ్చే జబ్బులను నియంత్రించే గంబూజియా చేపలను నీటి నిల్వలలో విడుదల చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మునిసిపాలిటీలు, కార్పొరే షన్లలో ఉండే ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి మలేరియా వ్యాధి నిర్ధారణకు సేకరించే రక్త నమూనాల వివరాలను ఏఎన్ఎం , హెల్త్ అసిస్టెంట్‌ల ద్వారా సేకరించి వాటిని ఐ హెచ్ ఐ పి యాప్ నందు నమోదు చేయించాలని తెలియజేశారు. ఈ సీజన్ నందు మలేరియా, డెంగీ ప్రబల కుండా ప్రైడే డ్రై డే, వెక్టార్ కంట్రోల్ హైజిన్ వంటి కార్యక్ర మాలను సక్రమంగా నిర్వహిస్తూ దోమ నివారణ చర్యలను గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వారు దోమకాటుకు గురి కాకుండా ఆరోగ్య విద్య అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి, లక్ష్మా నాయక్ ఉమ్మడి జిల్లాల సబ్ యూనిట్ అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి ఓబులు

రైతులకు సకాలంలో ఎరువులు సరఫరా చేయాలంటూ జెడిఎస్ ప్రతిఘటన

బళ్లారి. ఆగస్టు 4 (ప్రభాతవార్త): .

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన ఎరువులను అందించడంలో పూర్తిగా విఫలమైందని యూరియా, డిఎపి ఎరువుల కొరత కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ ఎరువులను బ్లాక్ మార్కెట్లోని వ్యాపారులు అధిక ధరలకు అమ్ముతున్నారని ప్రతిఘటనకు నేతృత్వం వహించిన బళ్లారి జిల్లా జెడిఎస్ అధ్యక్షుడు మీనల్లి తాయన్న ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల తగినంత సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాధికారి ద్వారా ముఖ్యమంత్రికి రాసిన లేఖ సమర్పించి, గత 2 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, దుర్వినియోగం మరియు పరిపాలనా వైఫల్యంతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. వర్షాకాలం ముందే రాష్ట్రంలో మంచి వర్షాలు కురిశాయి రాష్ట్రంలోని చాలా మంది రైతులు తమ వ్యవసాయ కార్యకలాపాలను ప్రారంభించి, విత్తనాల పనిలో నిమగ్నమై ఉన్నారు. రాష్ట్రంలోని చాలా జలాశయాలు, చెరువులు నిండిపోయాయి. రైతులు ఆయకట్టు భూముల్లో వరినాట్లు పెట్టుకున్నారు.

రాష్ట్రానికి కొరత ఉన్న ఎరువులను భర్తీ చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించడంలో రాష్ట్రం విఫలమైంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి 6.8 లక్షల టన్నుల ఎరువులను కేటాయించింది, అందులో 5.27 లక్షల టన్నుల ఎరువులు మాత్రమే రాష్ట్రానికి వచ్చాయి. అయితే, మిగిలిన 1.5 లక్షల టన్నుల ఎరువులను తీసుకురావడానికి కేంద్ర ప్రభుతా వ్నిని సంప్రదించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీంతో రాష్ట్ర రైతులు ఇబ్బందుల్లో పడ్డారని ఆరోపించారు. ఇకపై, దక్షిణ కన్నడ, ఉడిపి, ఉత్తర కన్నడ మరియు మలెనాడు ప్రాంతాలైన శివమొగ్గ, చిక్కమగళూరు, కొడగు తీరప్రాంతాలు.అతివృష్టి, వరదల కారణంగా హాసన్, శివమొగ్గ, చిక్కమగళూరు, మండ్య, ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, తదితర జిల్లాల్లో పంటలు నాశనమై రైతులు కోట్లాది రూపాయలు నష్టపోయారన్నారు. ఉత్తర కర్ణాటకలో గదగ్, హావేరి, విజయనగర, బళ్ళారి, కొప్పల తదితర జిల్లాల్లో తొలకరి వర్షాలకు రైతులు పంటలు వేసుకోగా ఇప్పుడు వర్షాలు రాకపోవడంతో పంటలు కోస్తా ఎండిపోయే స్థితికి చేరుకున్నాయని, పంటల నష్టం అంచనాలు వేసేందుకు తక్షణమే అధికారులని పంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి ముందు జెడిఎస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరిన కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాయల్ సర్కిల్, స్టేషన్ రోడ్, డి సీ కార్యాలయం చేరుకుని ప్రతిఘటన బైఠాయించారు ప్రతిఘటనలో లక్ష్మీకాంత్ రెడ్డి. పుష్ప, అశోక్, ప్రభాకర్ రెడ్డి, కిరణ్, జావేద్, ముత్తు, ప్రభాకర్ రెడ్డి, దివాకర్, వన్నూరు వలి, శివ నారాయణ, రుమాన, రేష్మ, రెహమత్, విజయ, రాజేశ్వరి, లక్ష్మి వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

డిసి కార్యాలయంలో ప్రతిఘటన చేస్తున్న జె డిఎస్ కార్యకర్తలు

మెడికల్ హెల్త్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

అనంతపురం వైద్యం ఆగస్టు 4 ప్రభాతవార్త

వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర అధ్యక్షులు ఎం నాగరాజు డిమాండ్ చేశారు సోమవారం అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన స్థానిక శ్రీనివాస్ నగర్‌లో ఉన్న యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యంగా ఉద్యోగులకు సంబంధించి 12వ పిఆర్సి కమిటీని వెంటనే నియమించి 90 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు బకాయిలు విడతల వారీగా చెల్లించాలని పెండింగ్‌లో ఉన్న డి .ఏ లు వెంటనే విడుదల చేయాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో గత ప్రభుత్వం తీసుకొని వచ్చిన 143 జీవో ని వెంటనే రద్దు చేయాలని సీనియర్ ఏఎన్ఎంల రీ డిప్లయ్మెంట్ రద్దుచేసి యధా స్థానాలకు పంపాలని, వారి కి ఏఎన్ఎం నుండి జిఎన్ఎమ్ ప్రమోషన్లను కల్పించి 115 జీవో ని అమలు చేయాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి ఎఫ్ టి ఏ రెగ్యులర్‌గా చెల్లించేటట్లు ఉత్తర్వులు ఇవ్వాలని , 2024లో రెగ్యులర్ అయిన ఎం. పి .హెచ్ .ఎ (మగ) వారికి ప్రొహిబిషన్ పిరియడ్ రెండు సంవత్స రాలకు తగ్గించి సూపర్వైజర్ ప్రమోషన్లను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయి సిబ్బందికి ముఖ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని అన్నా రు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు డి.మల్లికార్జున జిల్లా ప్రధాన కార్యదర్శి పైడి మురళీ కృష్ణ, ఉపాధ్యక్షులు నాగ శంక ర్, కార్యవర్గ సభ్యులు ప్రకాష్, పుల్లా కిరణ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు

మరపురాని మహారత్న అభిజాత కళాకారుడు బళ్లారి రాఘవ ; గుమ్మడి గోపాల కృష్ణ

బళ్లారి ఆగస్టు 4 (ప్రభాతవార్త):

తన అద్వితీయ కళా సేవతో కళకు, కళాకారులకు గౌరవం తెచ్చిన బళ్ళారి రాఘవ ఆరు దశాబ్దాల క్రితమే తన ప్రదర్శనల ద్వారా దేశ, విదేశాల్లో ప్రసిద్ధి చెందారని సుర వరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి వెలిదండ నిత్యానందరావు అన్నారు. స్థాని కరాఘవ్ కళామందిర్‌లో రాఘవ్ 145వ జయంతి సందర్భంగా జరిగిన నాటకోత్సవం మరియు తెలుగు భాషలోని ఉత్తమ నటులకు అందజేసే రాఘవ అవార్డును స్వీకరించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తెలుగు, కన్నడ ఆంగ్ల భాషలలో నిరంతరం నటించి నాటక రంగానికి కొత్త మార్పు తీసుకొచ్చిన మహా వ్యక్తి బళ్ళారి రాఘవ కళా సేవ అద్వితీయమైనదన్నారు. తెలుగు భాషా నాటక రంగానికి చేసిన సేవలకు రాఘవ్ రాష్ట్ర అవార్డును అందుకున్న ఆంధ్ర నాటక అకాడమీ అధ్యక్షుడు, నటుడు గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ, "రాఘవ్ అవార్డు అందుకోవడం నాటక రంగంలో నా బాధ్యతను మరింత పెంచింది. ఆనాటి నాటకాలకు ఆయన కొత్త రూపం ఇచ్చారు మరియు తన జీవితమంతా నాటక రంగానికి అంకితం చేశారు. రాఘవ్ మరపురాని మహారత్న, ఎప్పటికీ మరచిపోలేని విశిష్ట కళాకారుడు" అని అన్నారు. రాఘవ వ్యక్తిత్వాన్ని ఆయన కొనియాడారు. రాఘవ పేరుతో దాదాపు 17 సంవత్సరాలుగా వరుసగా రాష్ట్ర అవార్డు మరియు నాటకోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం సాధారణం కాదు. కళ పట్ల గౌరవం మరియు నాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే కోరిక ఉన్నవారికి మాత్రమే ఇది సాధ్యమవుతుంది. రాఘవ వృత్తిరీత్యా న్యాయవాది అయినప్పటికీ, ఆయన తన జీవితాన్ని నాటక రంగానికి అంకితం చేశారు. ఈ సంఘం ఆయన బాటలో నడుస్తుండటం సంతోషకరమైన విషయం. ఈ అవార్డు అందుకోవడం నా అదృష్టమని ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా మేదూరు గ్రామానికి చెందిన గుమ్మడి గోపాలకృష్ణను రాఘవ మెమోరియల్ అసోసియేషన్ పదాధికారులు రూ 20 వేల నగదు బహుమతితో కూడిన రాఘవ అవార్డును అందజేసి అత్యంత ఘనంగా సత్కరించడం విశేషం. అనంతరం జయహో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్‌ఖి అనే తెలుగు చారిత్రక నాటకాన్ని విజయవాడ శ్రీ సాయిబాబా నాటక మండలి కళాకారులు ప్రదర్శించారు. రాఘవ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు కే కోటేశ్వరరావు, కార్యదర్శి ఎన్ ప్రకాష్, ఎన్ శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కే చెన్నప్ప, హెచ్ విష్ణువర్ధన్ రెడ్డి, పి ధనుంజయ, రామాంజనేయులు పాల్గ

జర్నలిస్టులకు పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించండి.. ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

- జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ కలెక్టర్‌కు వినతి పత్రం

- జర్నలిస్టుల సమస్యలను కలెక్టర్ కు వివరించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించేందుకు ర్యాలీగా వెళుతున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఏపిడబ్ల్యూజేఎఫ్ నేతలు

అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో

ఏపీలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలంటూ ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేస్తోంది. జర్నలిస్టు డిమాండ్స్ డేను పురస్కరించుకుని అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు రెండు జిల్లాల కలెక్టర్ల ను కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరించారు. అనంతపురంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు షఫీ, ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ శివనారాయణశర్మను కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రేపటి రామాంజినేయులు మాట్లాడు తూ.. జర్నలిస్టుల ఆరోగ్య బీమా కొనసాగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయ ంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కా రించాలన్నారు. జర్నలిస్టుల ఇంటిస్థలాల కేటాయింపుతో పాటు జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, ఇతర సదుపాయాలపై మీడియా కమిషన్ ఏర్పాటు చేయా లన్నారు. బీహార్ తరహాలో మనరాష్ట్రంలోని జర్నలిస్టులకు 15వేల పెన్షన్ పథకాన్ని అమలు చేయడంతో పాటు సమాచార శాఖను బలోపేతం చేయాల న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తైనా ఇప్పటి వరకు అక్రిడిటేషన్లు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. 6వ తేదిన జరగబో యే క్యాబినెట్ సమావేశంలో ఈ అంశాలన్నింటినీ చర్చించి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు జయప్రకాష్, డాక్టర్ సూర్య, వేణుగోపాల్, విజయ్ కుమార్, సుధాకర్, బన్సీలాల్, కేశవ, దాదాపీర్, రాజారెడ్డి, పవన్, శింగనమల ప్రసాద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలలో సత్తాచాటిన ధర్మవరం విద్యార్థులు

ధర్మవరం, ఆగస్టు 4(ప్రభాతవార్త)

జాతీయ స్థాయి కరాటే పోటీలలో ధర్మవరం విద్యార్థులు ప్రతిభ కనబంచినట్టు కరాటే మాస్టర్ ఇనాయతాబాషా తెలిపారు. ఆదివా రం బెంగుళూర్లోని ఎంసీఏ పంక్షన్ హాల్లో జపాన్ షటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వ ర్యంలో జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ధర్మవరంకు చెందిన మల్టిస్టారుదోకాన్ అకాడమీకి చెందిన 16 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరచిమెడల్స్, ప్రశంశాపత్రాలు అందుకున్నారన్నారు.కటా ,కుమ్మితే విభాగంలో నవ్యశ్రీ, మహీధర్లు బంగారుపతకాలు సాదించారు. అదేవిధంగా అప్రాజ్, ఉదయ్ కుమార్లు కటావిభాగంలో బంగారు పథకాలు కుమ్మితే విభాగంలో శర్వీన్ రెడ్డి, కటా విభాగంలో నాని బంగారు పతకాలు సాదిం చార ని కరాటే మాస్టర్ పేర్కొ న్నారు. వీరికి ఆర్గనైజర్ చేతులమీదుగా మెడల్స్.. సర్టిఫికెట్స్ చేశారని ఆయన తెలిపారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలలో సత్తాచాటిన ధర్మవరం విద్యార్థులు

చంద్రబాబు సార్ రైతుల తరఫున ఇవే మా కృతజ్ఞతలు

- అన్నదాత సుఖీభవ పథకం అమలుపై వెంకటాపురంలో వినూత్న కార్యక్రమం - ఎమ్మెల్యే సునీత ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం - సరైన సమయంలో రైతుకు ఆర్థిక చేయూతనందించారన్న సునీత

రామగిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు ఖరీఫ్ సీజన్‌లో సరైన సమయంలో మాకు ఆర్థిక సాయం చేశారంటూ రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం నసనకోట పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో వెంకటాపురంలోని వ్యవసాయక్షేత్రంలో సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వినూత్న కార్యక్రమం చేపట్టారు. వ్యవసాయ పొలంలో రైతులు, మహిళా రైతులతో కలిసి సీఎం చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేశారు. సీఎం సార్ మీకి కృతజ్ఞతలు అంటూ రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సరైన సమయంలో ఆర్థిక చేయూతనందించే విధంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారన్నారు. దీనిపై అన్ని ప్రాంతాల్లోనూ రైతుల నుంచి హర్షం వ్యక్తమవుతోందన్నారు. మొదటి విడతగా రూ.7000 అందించారని, మరో రెండు విడతల్లో రూ.13వేలు సా యం అందుతుందన్నారు. దేవుడి దయవల్ల ఒక మంచి వర్షం కురి సినా జిల్లా వ్యాప్త ంగా పంటల సాగవుతుందని ఆమె అన్నారు. ఇప్పటికే రైతులకు డ్రిప్పులు, స్ప్రింక్లర్లు, డ్రోన్లు, గోకు లం షెడ్లు వంటివి ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ఎప్పటికీ రైతు పక్షపాతిగా నిలుస్తుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

రైతులతో సీఎం చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

పరిశ్రమల భద్రతపై ప్రభుత్వంతో జెఎన్‌టియుఏ ఎంఓయు

అనంతపురం సిటీ, ఆగస్టు 4 ప్రభాతవార్త

పరిశ్రమల భద్రతపై పర్యవేక్షణకు పరిశ్రమలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేసేందుకు జెఎన్‌టియుఏ రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయు కుదుర్చు కుంది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్‌తో జెఎన్‌టియుఏ వైస్ ఛాన్స్‌లర్ సుదర్శన్‌రావు సూచనల మేరకు రిజిస్ట్రార్ కృష్ణయ్య ఎంఓయును సోమవారం కుదుర్చుకున్నారు. ఈ ఎంఓయు ద్వారా యూనివర్సిటీలో ఉన్న కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఫ్యాకల్టీ, ఎక్స్‌పర్ట్ వారిని ఉపయోగించుకుని పరిశ్రమల భద్రతపై మానిటరింగ్ చేయడం జరుగుతుందని విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్యలు పేర్కొన్నారు. అదే విధంగా జెఎన్‌టియుఏకి ఉన్న టెక్నికల్ నాలెడ్జిని రీసెర్చ్‌కు సంబంధించి సేఫ్టీ ఎక్యుఎమెంట్‌ను వాడుకుని పరిశ్రమలలో భద్రత ఎలా ఉంది, ప్రమాదాలు జరిగితే దానికి కారణాలు అధ్యాయనం చేయడానికి దోహదపడుతుందన్నారు. సేఫ్టీ ఆడిట్ రిపోర్టును పరిశీలించడం, అధ్యాయనం చేయడం, దానికి కావాల్సిన మార్పులు, చేర్పులను ఈ ఒప్పందం ఉపయోగపడుతుం దన్నారు. అదే విధంగా ఇంజి నీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్ షిప్ పరిశ్రమలలో ప్రభుత్వమే ఇప్పిస్తుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతి పరి శ్రమకు సేఫ్టీ ఆఫీసర్‌ను నియ మించుకోవాలని ఆదేశాలు సైతం జారీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమం లో జెఎన్ టియుఏ రిజిస్ట్రార్ కృష్ణయ్యతోపాటు డిఏపి సత్యనారాయణ, రాష్ట్ర ప్రభుత్వ కార్య దర్శి గిరిబాబు, కార్మిక శాఖ అడిషనల్ కార్యదర్శి గంధం చంద్రుడు, పరిశ్రమల శాఖ డైరెక్టరేట్ మోహన్‌రావు, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.



కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో ఎంఓయు కుదుర్చుకుంటున్న రిజిస్ట్రార్ కృష్ణయ్య

నా నాణ్యమైన పరిష్కారం చూపండి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి , ఆగస్టు 4, ప్రభాతవార్త ప్రతినిధి:

ఎంతో నమ్మకంతో తమ సమస్యల పరిష్కారం కొరకు వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో, ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, డిపివో సమత తదితరులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులుపెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శక ంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరిం చాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మం జూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. డివిజన్ల వారీగా అర్జీల వివరాలు పుట్టపర్తి85, పెనుకొండ79, ధర్మవరం 72, కదిరి33, వినతు లు మొత్తం 269 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్

ఇద్దరు వీఆర్వోలపై సస్పెన్షన్ వేటు

పుట్టపర్తి(కలెక్టరేట్), ఆగస్టు 04, ప్రభాతవార్త: ప్రభుత్వ నియమ నిబంధనల కు విరుద్ధంగా ప్రవర్తించిన ఇద్దరు వీఆర్వోలను .జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సోమవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. శ్రీ సత్యసాయి జిల్లా రోళ్ల మండలానికి చెందిన రత్నగిరి గ్రామ వీఆర్వో టి. నాగరాజు, గుడ్డుగురికి గ్రామ వీఆర్వో రంగనాథ్ ప్రభుత్వ ఉద్యోగుల నైతిక బాధ్యతలకు విరుద్ధంగా మద్యం మత్తులో రోడ్డు పై వెళ్తున్న స్థానికులతో గొడవ చేయడం ,అసభ్యంగా ప్రవర్తించినట్లు రోళ్ల తహశీల్దార్ షెక్షవలి ఇచ్చిన నివేదిక మేరకు కలెక్టర్ ఆ ఇద్దరిని సస్పెండ్ చేయడం జరిగింది. ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా ప్రవర్తించే ఎలాంటి అధికారులనైనా సహించబోమని, నియమావళి ఉల్లంఘనకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

అభివృద్ధిలో రాజీపడం...నూతన రోడ్లతో గోరంట్లకు కొత్త శోభ

- 50 అడుగుల మార్కెట్ రోడ్డు పనుల నాణ్యతను పరిశీలించిన మంత్రి సవితమ్మ

గోరంట్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణం చుట్టూ సుందరమైన రోడ్ల నిర్మాణంతో గోరంట్లకు కొత్త శోభ రాబోతోందని రాష్ట్ర బిసి సంక్షేమశాఖా మంత్రి సవితమ్మ అభిప్రాయ పడ్డారు. పట్టణ బస్టాండ్ వద్ద నుండి రావికుంటచెరువు, సింగిరెడ్డిపల్లి క్రాస్ వరకు 50 అడుగుల రోడ్డును దాదాపు 80 లక్షల రూపాయల నిధులతో ఇటీవల నిర్మించిన సిమెంట్ రోడ్డు పనుల నాణ్యతను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడు తూ గోరంట్ల పట్టణానికి సుందరమైన విశాలమైన రోడ్లు నిర్మా ణం కాబోతు న్నాయని కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచు నరేష్, పచ్చా అశోక్, ఉత్తమరెడ్డి, నిడిమా మిడప్ప, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, ఉమర్‌ఖాన్, సుబ్బా రెడ్డి, పసుపులేటి శ్రీనివా సులు, కిషోర్ రాయల్, మనోహర్, కక్కల రఘు నాథ్‌రెడ్డి, మాజీ సర్పంచు రవినాయక్, సింగిల్‌విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, తిరుపాల్, మహేంద్ర, సింగిరెడ్డిపల్లి శీను, వాల్మీకి సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న మంత్రి సవితమ్మ

రోడ్డు విస్తరణలపై పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న మంత్రి

రైతు సమస్యలపై స్పందించండి

- సమీక్ష సమావేశం కూడా నిర్వహించని పరిస్థితిలో ప్రజాప్రతినిధులు - తక్షణం ఐపబీ సమావేశం నిర్వహించి నీటి కేటాయింపులు చేయాలి - వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్

అనంతపురం సిటీ, ఆగస్టు 04 :ప్రభాతవార్త.

జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు.రైతాంగ సమస్యలపై సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మకు వైసీపీ నాయకులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అతివృష్టి, అనావృష్టి కారణంగా పెద్ద ఎత్తున జిల్లాలో రైతులు నష్టపోయారన్నారు.గత ఏడాది బీమా అందించలేదని ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదని,ఈ ఏడాది కూడా ఖరీఫ్‌లో వర్షాలు కురవకపోవడంతో జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 8.50 లక్షల ఎకరాలు ఉంటే కేవలం 3.26 లక్షల మాత్రమే వివిధ పంటలు సాగు చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా 38 శాతం మాత్రమే సాగు చేస్తే అవి కూడా ఎండిపోయే పరిస్థితికి వచ్చాయన్నారు. పల్లెల్లో దారుణ పరిస్థితులు ఉన్నాయని జిల్లాలో ఉద్యాన పంటలు బోర్లలో నీరు లేక చెట్లు ఎండిపో తున్నా పట్టించుకునే నాథులు లేరని విమర్శించారు జిల్లాలో దారుణ పరిస్థితులు ఉన్నా ప్రజాప్రతినిధులు సమీక్ష చేసిన పాపాన పోలేదని విమర్శించారు.బోర్ల కింద, హెచ్‌ఎల్‌సీ, హంద్రీనీవా కింద వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేసుకుంటే యూరియా, డీఏపీ లభించడం లేదని, యూరియా కొరత లేదని ఓ వైపు ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయి లో పరిస్థితి లేదన్నారు. ప్రైవేట్ వ్యాపారులు, అధికారులు కుమ్మక్కు కావడంతో యూరియా దొరకడం లేదని బస్తా యూరియాపై రూ.50 నుంచి రూ.150 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపిం చారు. కొన్ని చోట్ల కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.మరోవైపు తుంగభద్ర డ్యాం పొంగిపొర్లుతున్నా ఇప్పటి వరకు హెచ్‌ఎల్ నార్త్, సౌత్ కెనాల్‌కు నీరు వదల్లేదని ఆ నీరయినా వస్తే ఆయకట్టులో పంటలు సాగు చేయడంతోపాటు భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. కూ టమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక రాష్ట్రంలో ఏడాది కాలంలో 250 మం ది, జిల్లా లో 46 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నా ఇంత వరకు ఎక్స్‌గ్రేషి యా చెల్లిం చలేద న్నారు. అదే విధంగా హెచ్‌ఎల్‌సీ, హం ద్రీనీవా ద్వారా నీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో ఇరిగేషన్ అడ్వ యిజరీ బోర్డ్ (ఐఏబీ) సమావేశం నిర్వహించి నీటి కేటాయిం పులు చేయా లన్నారు.రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని వాటిని పరిష్కరించని పక్షంలో రైతులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఏరాశి నారాయణరెడ్డి, అనుబంధ విభాగాల జిల్లా ఇన్‌చార్జ్ ఉదయ్ కుమార్, రైతు విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేంద్రరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కర్‌రెడ్డి, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ నీలం భాస్కర్, గ్రీవెన్స్ సెల్ శింగనమల నియోజవర్గ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి,సాంస్కృతిక విభాగం నగర అధ్యక్షులు కసిరెడ్డి కేశవరెడ్డి వైసీపీ నాయకులు చెన్నంపల్లి వెంకటరెడ్డి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, పురుషోత్తం, శ్రీనివాసులు, సుంకిరెడ్డి, నారాయణ స్వామి,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

.ఇంచార్జ్ కలెక్టర్ రైతు సమస్యలను వివరి స్తున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత

విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులను స్వాగతిస్తున్నాం

కృతజ్ఞతలు తెలియజేసిన అపుస్మా నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

జిల్లా ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల కరస్పాండెంట్స్ సోమవారం నగరంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 1న పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు విడుదల చేసిన ఉత్తర్వులు గురించి ప్రస్తావిస్తూ కరస్పాండెంట్స్ అందరూ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు తప్ప మరే ఇతర అనధికార సమూహాలతో కూడిన వ్యక్తుల ప్రవేశాన్ని నిషేదిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేస్తూ విడుదల చేసిన ఉత్తర్వులను స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యేతో పంచుకుని ఈ ఉత్తర్వులు విడుదల చేయడానికి సహకరించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కమిషనర్ విజయరామ రాజులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు తమవంతు సహకారాన్ని తప్పక అందిస్తామని, ప్రభుత్వం తీసు కున్న ఈ నిర్ణయం వల్ల విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులలో భరోసా కలుగుతుందని ఎమ్మె ల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అపుస్తా జిల్లా కార్యదర్శి రవిశంకర్ ప్రసాద్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి, గౌ ంవ అధ్యక్షులు నాయుడు, వర్కి ంగ్ ప్రెసిడెంట్ చంద్ర, నాయకు లు నాగరాజు, మోహన్, సూర్యనారాయణరెడ్డి, కళ్యాణ దుర్గం నాయకులు కొత్తపల్లి బాబు, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞతలు తెలియజేస్తున్న లెటర్‌ను ఎమ్మెల్యేకు అందజేస్తున్న అపుస్మా నాయకులు

మహిళలు, వృద్ధుల ఫిర్యాదులను ప్రాధాన్యతగా సకాలంలో పరిష్కారం చూపండి

జిల్లా పోలీసు కార్యాలయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 83 పిటీషన్లు జిల్లా ఎస్పీ పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 4 ప్రభాతవార్త

మహిళలు, వృద్ధుల ఫిర్యాదులను ప్రాధాన్యతగా గుర్తించి సకాలంలో పరిష్కారం చూపాలని పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాల యం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో జిల్లా ఎస్పీ 83 పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో సోమవారం శిబిళీళీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాల పై ఫిర్యాదు లు అందాయి. ఈకార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషాలు పాల్గొని పి టీ ష న్ల చూశారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎస్‌పి జగదీష్

పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా పై విజలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 4 ప్రభాతవార్త

అనంతపురము ఉమ్మడి జిల్లా ప్రాంతీయ నిఘా అధికారి Y.B.P.T.A. ప్రసాద్ ఆదేశాల మేరకు. సోమవారం రెవిన్యూ అధికారులతో కలసి విజలెన్స్ అధికారులు అనంతపురము జిల్లా, బొమ్మనహాల్ మండలం, రంగాపురం క్రాస్ గ్రామ శివారులో వాహన తనిఖీ చేసి కర్ణాటక రాష్ట్రమునకు అక్రమ రవాణా చేయుచున్న 47.10 క్వింటాల్ (100 బ్యాగ్స్) పిడి ఏ బియ్యముతో పాటు రీతి34ది3623 నెంబర్ గల మహేంద్ర బుల్లోరా వాహనమును.. జప్తు చేసి ఈసీ యాక్ట్,1955 నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకొను నిమిత్తం బొమ్మనహల మండలం రెవిన్యూ కార్యాలయంలోని ఎస్ బాలకృష్ణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్, సమాజంలో స్వాధీనపరచడం జరిగినది. తదుపరి నిందితులు డ్రైవర్ కొత్తకోటగారి నాగరాజు, (2)వాహన యజమాని మఠం వీరభద్రస్వామి, (3) బియ్యము యజమాని రామకృష్ణ, పాల్తూరు లపై బొమ్మనహాల్ పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేశామని విజిలెన్స్ అధికారులు చెప్పారు ప్రభుత్వం ద్వారా ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యంను అక్రమంగా సేకరించడం, నిల్వ ఉంచడం, ఇతర ప్రదేశాలకు తరలించి వ్యాపారం చేసే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోన బడతాయని శ్రీ.శి.గి.తి. ప్రసాద్ గారు హెచ్చరించారు. సరికి కార్యక్రమంలో ది: శ్రీ ఎస్. జమాల్ బాష; బి. సురేష్ కుమార్; శి.ఎ.: ఎస్ బాలకృష్ణ, తహశీల్దారు కార్యాలయం సిబ్బంది. పాల్గొన్నార అని చెప్పారు.

పిడిఎస్ బియ్యం పట్టుకున్న దృశ్యం

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 04 ప్రభాతవార్త

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2025ను ఘనంగా నిర్వహించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2025 పోస్టర్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 01వతేదీ నుండి 07 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలును జిల్లాలో నిర్వహించాలన్నారు. తల్లి పాలకు మద్దతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లి పాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దామన్నారు. తల్లి పాలు బిడ్డ హక్కు అని, తొలి టీకా, జీవితానికి కవచం ఆరోగ్యభవితకు బలమైన పునాది అని, తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు, తల్లికి కూడా శారీరకంగా, మానసికంగా, ఆర్థిక ంగా రక్షణ లబి స్తుం దన్నారు.ఈ కార్య క్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.వ ంలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఐసి డిఎస్ పిడి నాగమణి, వ్యవసాయ శాఖ అధికారి ఉమా మహేశ్వర మ్మ, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం